WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వ్యక్తిగత వార్తలు వ్రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
శనివారం 28 సెప్టెంబర్ 2024
పేజీలు :
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడికి సహకరిస్తున్న డిప్యూటీ డిఎంహెచ్

-ప్రవేట్ ఆస్పత్రుల తనిఖీలా పేరుతో పైసలు వసులు దందా..
-ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులు పైసలు ఇస్తే చర్యలు ఉండవా..
-జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి వినతి పత్రం
-డిప్యూటీ డిఎంహెచ్ ను సస్పెండ్ చేయాలి,సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్.

వివరాలు 2లో



## రూ.31,75,000/- విలువ గల ఎండుగంజాయి పట్టుకున్న మరిపెడ పోలీసులు

-హైదరాబాద్ కు తరలిస్తుండగా మరిపెడ మండలంలోని గాలివారిగూడెం వద్ద 127కేజీల ఎండుగంజాయి స్వాదీనం.
-నిందితుడిని రిమాండ్ కి తరలింపు..,కారు స్వాదీనం..
-వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



క్రైమ్ న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):

శుక్రవారం రోజు మద్యాహ్నం 2గంటలకు గాలివారిగూడెం స్టేజ్ ఏయన్ఆర్ గార్డెన్ సమీపంలో వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా... నిందితుడిని పట్టుకుని అతని వద్ద నుంచి 127 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

నిందితుని వివరాలు:

సోడి నాగేశ్వర రావు హెమేశ్వర్, 40 సం.లు., కొయ, రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉద్యోగి R/O అసీర్ గూడెం, కుంటా మండలం, సుకుమా జిల్లా, ఛత్తీస్ గడ్ రాష్ట్రం గంజాయి పట్టుకోవడం లో చాకచక్యంగా విధులు నిర్వహించిన అధికారులు సిబ్బందికి రివార్డ్స్ అందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్...

# ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడికి సహకరిస్తున్నడిప్యూటీ డిఎంహెచ్

-మొదటిపేజీ తరువాయి

**నర్సంపేట/ప్రజాజ్యోతి :**

నర్సంపేట పట్టణంలో కొన్ని ప్రవేట్ హాస్పటల్లో చేస్తున్న దోపిడిని అరికట్టాలని, ఆసుపత్రుల దోపిడీకి సహకరిస్తున్న డిప్యూటీ డిఎంహెచ్ ఓ ను సస్పెండ్ చేయాలని వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ.ప్రైవేట్ హాస్పటల్స్ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కనీస నిబంధనలను పాటించకుండం,ధనార్జిని ధ్యేయంగా పనిచేస్తున్నాయని. వైద్యం కోసం హాస్పిటల్ కి వచ్చిన పెషేంట్లని నిలువు దోపిడీ చేస్తున్నారని.ఇష్టానుసారంగా టెస్ట్ పరీక్షలు,స్కానింగ్,అడ్మిట్ పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు.ఫీజుల వివరాలు నోటీస్ బోర్డులో పెట్టాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవి పాటించడం లేదని,కొన్ని హాస్పిటల్స్ లో నోటీసు బోర్డులో డిస్లే చేసినప్పటికీ ఫీజుల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు. కొన్ని ప్రవేట్ హాస్పిటల్స్ పిఆర్వోలను పెట్టుకుని ఆర్ఎంపీల దగ్గరికి వెళ్లి మా హాస్పటల్స్ కు మీ దగ్గరికి వచ్చే పేషంట్లను పంపిస్తే మీకు కమిషన్ అందిస్తామని చెప్పి ఆర్ఎంపీల ద్వారా వచ్చిన పేషెంట్ల దగ్గర నిలువు దోపిడీ చేస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు.కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ మేనేజర్ల పేర్లతో నిర్వహణ చేస్తున్నారని వాటికి ఎలాంటి గుర్తింపు లేదని హస్పటల్ నిర్వహణకు ఉండవలసిన బిల్డింగ్స్,ఫైర్ సేఫ్టీ పార్కింగ్ స్థలాలు లేవని వాహనాలను రోడ్లమీదనే పార్కింగ్ నిర్వహిస్తున్నారని అన్నారు,అవసరం లేకున్నా టెస్టుల పేరుతో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని హాస్పటల్లోనే మెడికల్ షాపు నిర్వహించడం వల్ల డాక్టర్లు రాసిన కంపెనీ మెడిసిన్స్ మా హాస్పిటల్ లోనే తీసుకోవాలని ఒత్తిడి తేస్తు హాస్పటల్ కి ఆపదలో వచ్చే పేషెంట్ల దగ్గర నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఇవన్నీ జరుగుతున్న డిప్యూటీ డిఎంహెచ్ ఓ తనిఖీల పేరుతో డబ్బులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులకు సహకరిస్తు ప్రైవేటు హాస్పిటల్స్ వారు చేస్తున్న దోపిడీ లో భాగస్వామ్యం అవుతున్నారని అన్నారు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఎ ఒక్క ప్రైవేటు హాస్పటల్ లపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు హాస్పటలపై చర్యలు తీసుకోవాలని, వీరికి సహకరిస్తున్న డిప్యూటీ డిఎంహెచ్ఓ పై చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ,పట్టణ నాయకులు దాసరి నరేష్ న, జగన్నాథం కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

**-జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతీ)**

స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం రోజు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండాలక్ష్మణ్ బాపూజీ హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారని, శాసన సభ డిప్యూటీ స్పీకర్ గా, ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల



శాఖ మంత్రిగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. 1969 తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని వారి జీవిత పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్పి విజయ్ ప్రతాప్, సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీనివాసరావు,ఆర్ ఐ లు అనిల్, నాగేశ్వర్ రావు , ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్ర మౌళి, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్

**- యువ టూరిజం క్లబ్ ల నమోదులో జిల్లాకు ద్వితీయ స్థానం పట్ల దక్కిన గౌరవం**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లాలో యువ టూరిజం క్లబ్ ల ఏర్పాటు నమోదులో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం పొందినందుకు గాను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద మొమెంటో అందుకున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ గచ్చిబౌలి లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటి మేనేజ్మెంట్ (ఎన్ఐటిహెచ్)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇట్టి అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరంగల్ జిల్లాలో యువ టూరిజం క్లబ్ ల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్ల ద్వితీయ స్థానం సాధించడం సంతోషంగా ఉందని జిల్లా వ్యాప్తంగా నిరాదరణకు గురైన 14 ఆలయాలను గుర్తించి వాటి పునరుద్ధరణకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పర్యాటకం, సంస్కృతీ



సంప్రదాయాలు, వారసత్వ సందపపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాకుండా భవిష్యత్తులో పర్యాటకం వల్ల కలిగే లాభాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, పర్యాటక అనుబంధ రంగాల అభివృద్ధి తదితర అంశాలపై చిన్నప్పటి నుంచే పెంచుకునే అవకాశం యువ క్లబ్బుల ద్వారా విద్యార్థులకు కల్పించిఅవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ ఏ వాణి ప్రసాద్, డైరెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ కలెక్టరేట్లో ఏసీబీ చిక్కిన అవినీతి తిమింగలం

**-ఆర్ అండ్ బి ఈ ఈ హుస్సేన్**
**-ఉలిక్కిపడ్డ జనగామ**




**జనగామ జిల్లా సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి):-**

జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆలయంలో పనిచేస్తున్న ఆర్ అండ్ బి ఈ హుస్సేన్ తోపాటు టెక్నికల్ అసిస్టెంట్ రవీందర్ 12000 లంచం తీసుకుంటూ ఉండగాపట్టుబడ్డారు. జనగామ కలెక్టరేట్లో ఒక్కసారిగా అధికారులకు ఏమి జరుగుతుందోఅర్థం కాక ఉలిక్కిపడ్డారు.ప్రతిసారిఏసీబీ నిఘాలు పట్టుబడుతున్న అధికారులు,తీరు మారకపోవడంతోసాధారణ ప్రజలకు న్యాయం జరుగుతుందా లేదా అని అనుమానం వస్తుంది.కలెక్టర్ ఈ సంఘటనతో తన కార్యాలయం ఏం జరుగుతుందో నిగా పెట్టాలనిపలువురు కోరుచున్నారు.

# ఘనంగా రామానుజాపూర్ జిపి లెవెల్ పోషణ మాసం కార్యక్రమం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ అంగన్వాడీ కేంద్రంలో గుంటూరుపల్లి,రామానుజాపూర్ చెంచుకాలనీ అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం రామానుజాపూర్ జిపి లెవెల్ పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు, ఎదిగే చిన్నపిల్లలు బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పోషణ మాసం గురించి వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి,సునీత,పూజారాణి, గర్భిణి స్త్రీలు బాలింతలు కిశోర బాలికలు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# "వాడ వాడకు వైద్య శిబిరం."

**హనుమకొండ జిల్లా కమలాపూర్ సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :**

కమలాపూర్ మండల కేంద్రంలోని కమలాపూర్ 2 పల్లె దవఖాన డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో వార్డ్ నెంబర్ 2 మరియు 3 వార్డులలో గల ప్రజలకు బీపీ మలేరియా, షుగర్,డెంగ్యూ,మరియు ఫీవర్ పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వ్యక్తులకు ఉచిత మందులను అందించడం జరిగిందని డాక్టర్ శివకుమార్ తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ ఆరోగ్య విషయం మై అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని, దోమల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏఎన్ఎం ఏ మల్లిక, ఆశా వర్కర్లు డి స్వర్ణలత, ప్రేమలత, హెల్త్ అసిస్టెంట్ రమ మరియు దేవేందర్ పాల్గొన్నారు.

# చిట్యాల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్. నాయకులు



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి :**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం కొలన్ పల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చిట్యాల శ్రీనివాస్ శుక్రవారం అనారోగ్యంతో మరణించగా, వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ పల్లి పీ. ఏ . సి.ఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగళ నర్సయ్య,ముఖ్య నాయకులు చందు రామ్, తోట నర్సింగం,తదితరులు పాల్గొన్నారు.

# హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కై సీపీఐ పార్టీ అందోళన



**గార్ల,సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):**
గార్ల మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాకాల చెక్ డ్యాం పొంగి ప్రవహించడంతో రాంపురం, మద్దివంచ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని ఆ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి కష్టాలను చూసి అయినా ప్రస్తుత ప్రభుత్వం చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియ ను మొదలు పెట్టాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పాకాల ఏటి వద్ద శుక్రవారం సిపిఐ, మండల పార్టీ అధ్వర్యంలో అందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తక్కువ ఎత్తులో ఉన్న చెక్ డ్యాం పై వరదనీరు అధికంగా ప్రవహిస్తుండడం తో సుమారుగా 20 గ్రామాల ప్రజలు రహదారి లేక డోర్నకల్, బయ్యారం ప్రాంతాల మీదుగా వ్యయ ప్రయాసలకు ఓర్చి రాకపోకలు సాగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు.అనేక మంది వరదనీటి లో పడి చనిపోయిన ఘటనలు ఉన్నాయని, పలువురు స్థానికుల చే రక్షింపబడ్డారని చెప్పారు. యుద్ధ ప్రాతిపాదికన చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కు నిధులు మంజూరు చేసేలా స్థానిక మంత్రులు, ఎమ్మెల్యే లు,ఎమ్మెల్సీ,అధికార పార్టీకి చెందిన నాయకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, దుపాటి జనార్దన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలి

## -మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి



**శాయంపేట సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి :**
రాబోయే స్థానిక ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో గులాబీ జెండా ఎగర వెయ్యాలని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు మండలంలోని కొప్పుల జోగంపల్లి పెద్దకొడపాక గోవిందపూర్ గ్రామాల్లో పర్యటించి ప్రజలతో గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులపై చర్చించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పూర్తిస్థాయిలో అన్ని స్థానాలను గెలిపించుకోవాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్క కార్యకర్త ఐక్యమత్యంతో కలిసికట్టుగా పని చేసి గులాబి జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లత- లక్మా రెడ్డి, మాజీ ఎంపీటీసీలు స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, విజయ విజయ్, మేకల శ్రీను మాజీ సర్పంచ్ లు పోతు సుమలత రమణ రెడ్డి, అరికిల్ల ప్రసాద్, శ్రీనివాస్, మాజీ మండల పార్టీల అధ్యక్షులు గుజ్జం రవీందర్ ముఖ్య నాయకులు సావుళ్ళ కిష్టయ్య,దాసి శ్రావణ్ కుమార్, గాదె రాజేందర్, కరుణ్ బాబు,వెంకటేశ్వర్లు, బుర్ర విజయ్, కోగిల తిరుపతి, అట్ల రమేష్, అట్ల తిరుపతి,రవి, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.

# గ్రామాలలో ఇంటింటికి వైద్య సర్వే



**వాజేడు, ప్రజాజ్యోతి:**
ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల మొరుమూరు, ప్రగల్లపల్లి గ్రామాలలో వైద్య సిబ్బంది శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో నిల్వ ఉన్న నీరు పారబోయటం, మురికి కుంటలలో టిమోపాస్ మందును చల్లించారు. గ్రామస్తులకు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండడం కోసం కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే ప్రగల్లపల్లి గ్రామంలో రెండో విడత దోమల మందు పిచికారి చేయించి ప్రతి ఇంటికి వెళ్లి జ్వరం వచ్చిన వ్యక్తుల వివరాలు సేకరించి రక్తపూత నమూనాలను సేకరించి, ఆర్డిటి పరీక్షలు చేశారు. అలాగే ప్రతి ఒక్కరూ దోమతెరలు రాత్రిపూట వాడాలని, జ్వరం వచ్చిన వ్యక్తులు వైద్యశాలకు రావాలని గ్రామపంచాయతీ సెక్రెటరీ కార్తీక్ గ్రామపంచాయతీ సిబ్బందితో గ్రామాలలో టామ్ టామ్ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, శ్రీనివాసరావు, కన్యాకుమారి, ఆశా కార్యకర్తలు, అరుణ, కన్నమ్మ, ప్రసన్న, వినోద, జానకి, ముత్తమ్మ, కాంత, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

# పెట్రోలియం,సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం

## -సభ్యులుగా ఎంపీ రవిచంద్ర నియామకం



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా తిరిగి నియమితులయ్యారు. ఈ మేరకు పార్లమెంట్ బులెటిన్ విడుదల చేసింది. పలు శాఖల స్థాయి సంఘాలకు సభ్యులను నియమిస్తూ ఒక ప్రకటన జారీ చేసింది. ఎంపీ రవిచంద్ర రాజ్యసభకు మొదటిసారి ఎన్నికైనప్పుడు కూడా ఇదే స్థాయి సంఘం సభ్యులుగా నియమితులయ్యారు. రాజ్యసభకు రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ గా నియమించిన విషయం విదితమే.

# తపాల శాఖ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**శాయంపేట సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి :**
మండల ప్రజలు తపాలా శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఉపవిభాగం సహాయక పర్యవేక్షకుడు అనంత రామ్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొప్పుల గ్రామ తపాలా శాఖను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తపాల శాఖ పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. బ్యాంకుల కంటే తపాలా శాఖ అధిక సేవలను అందిస్తుందని వివరించారు. రూ.550 తో పది లక్షలు, రూ.750 తో 15 లక్షల జనరల్ ఇన్సూరెన్స్ స్కీములను అందుబాటులోకి తెచ్చిందన్నారు. గ్రామీణ తపాలా జీవిత బీమా, సుకన్య ఖాతా, సేవింగ్ ఖాతా, రికరింగ్ డిపాజిట్ ఖాతా, ఫిక్స్ డిపాజిట్ ఖాతాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్ సీర్స్ జగదీష్, సంతోష్,కొప్పుల బిపిఎం లింగంపల్లి కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన జమీందార్ వారసుడు.

**వెంకటాపురం సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం శుక్రవారం మాజీ మంత్రివర్యులు సంభాని. చంద్రశేఖర్ సమక్షంలో వెంకటాపురం నూగురు జమిందార్ కుటుంబం నుంచి మూడో తరానికి చెందిన శ్రీ రాజా రాఘవ రాజు కిరణ్ కుమార్ వర్మను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం.వీరయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన సందర్భంగా కిరణ్ కుమార్ వర్మ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేస్తానని,పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు కిరణ్ కుమార్ వర్మ తెలియజేశారు.

## అమ్మ వారి ప్రతిష్టకు కర్ర పూజ చేసిన...కొత్తపల్లి. సతీష్ కుమార్



**బచ్చన్నపేట (ప్రజాజ్యోతి):**

బచ్చన్నపేట మండల కేంద్రంలో హిందు వాహిని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో నిలుపుకునే అమ్మవారి మండపం వద్ద నిర్వహించిన కర్ర పూజ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ట్రస్ట్ బోర్డు అధినేత కొత్తపల్లి సతీష్ కుమార్ పాల్గొని పూజలు చేశారు .అనంతరం అమ్మవారి మండపానికి దాతగా 21 వేల నూట పదహార్లు చందా రాశారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని యూత్ అసోసియేషన్ సభ్యులు మంచాల రాజశేఖర్, అఖిల్ మాల, కర్రె ప్రశాంత్, శివకుమార్, కక్కెర్ల గణేష్, కక్కర్ల అరవింద్, కర్రె తరుణ్, తేలు కంటి అజయ్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు..

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**-ఎస్సై కంకల సతీష్ కుమార్**



**బచ్చన్నపేట సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి తాము చదువుకుంటున్న పాఠశాలలకు మంచి పేరు తెచ్చి పెట్టాలని బచ్చన్నపేట ఎస్సై కే సతీష్ అన్నారు . శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బచ్చన్నపేట లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడోస్సవాలు మరియు సెలక్షన్స్ జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జ్ విద్యాధికారి ఇర్రి వెంకటరెడ్డి. ఎస్సై కంకల సతీష్ కుమార్ క్రీడలను ప్రారంభించారు, అనంతరం జరిగిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథి గా బచ్చన్నపేట ఎస్సై కంకల సతీష్ కుమార్ మాట్లాడుతూ,క్రీడలవలన మానసిక ఉల్లాసము పొందడమేకాకుండా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. ఈ వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి. పాఠశాల ఉపాధ్యాయులు పృథ్వీరాజు, రామచంద్రం, కృష్ణమోహన్, మల్లారెడ్డి, బాలరాజు, నరసింహారెడ్డి, లక్ష్మి, విజయలక్ష్మి, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా రావణవధ

**- మహంకాళి గుడి ఆవరణలో దసరా రోజున నిర్వహణకు ఏర్పాట్లు**

**- 36 సీట్ల ఎత్తైన విగ్రహం, భారీ బాణాసంచాతో ఉత్సవ నిర్వహణ**

**- దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు గుండు పూర్ణచందర్**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

అక్టోబర్ 12వ తేదీ విజయదశమి రోజున రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అన్నారు. శుక్రవారం స్థానిక కాంక్ష కన్వెన్షన్ లో ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ 1984 సం.లో రంగశాయిపేటలోని పెద్దలు ఈ ప్రాంతంలో ప్రారంభించిన రావణవధ కార్యక్రమాన్ని 2003 వ సంవత్సరం నుండి మా కార్యవర్గ కమిటీచే రంగశాయిపేటలోని పెద్దలందరి సూచనలు,సహకారాలతో ఘనంగా రావణవద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా విజయదశమిన రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకుగాను తగు ప్రణాళికలు రూపొందించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పరంగా సహకారం అందించడానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు, కార్పొరేషన్ పరంగా నగర మేయర్ గుండు సుధారాణి మరియు జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్, పోలీస్ కమిషనర్ లతో పాటు ఇతర అధికారులందరినీ కలిసి వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించే రావణవధ కార్యక్రమంలో 36 ఫీట్ల ఎత్తైన రావణప్రతిమ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి విజయవంతం చేయడానికి రంగశాయిపేటలోని పెద్దలందరితోపాటు ప్రతి ఒక్కరూ వారి సూచనలను, సలహాలను అందించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్, ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, బివి రామకృష్ణ ప్రసాద్, వలపదాసు రాజశేఖర్, కొక్కొండ భాస్కర్, పరికపండ్ల రాజేశ్వర్ రావు, బజ్జూరి వీరేశం, పాకాల మనోహర్, కత్తెరపల్లి వేణు, ఏలుగు అశోక్, గుండు నవీన్ కుమార్, పస్తం బిక్షపతి, కన్నెబోయిన కుమార్, ఆడెపు రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- జీఎస్పి జిల్లా అధ్యక్షుడు రేగ గణేష్**



**వాజేడు, ప్రజాజ్యోతి:**

ప్రభుత్వ ఉద్యోగి పై దాడి చేసిన గిరిజనేతరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ములుగు జిల్లా జీఎస్పీ అధ్యక్షుడు రేగ గణేష్ శుక్రవారం ఉన్నారు. వాజేడు మండలంలోని బొల్లారం గ్రామంలో జీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ తాడ్వాయి మండలం దామరవాయి ఫారెస్ట్ ఉద్యోగి సోలం శరత్ అనే ప్రభుత్వ ఉద్యోగిపై రాత్రి సమయంలో విధులు నిర్వహిస్తుండగా గిరిజనేతరులు ఆదివాసి ఉద్యోగిపై తీవ్రంగా దాడి చేసిన గిరిజనేతరులపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసి తక్షణమే రిమాండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి ఉద్యోగులకు రక్షణ కరువైందని, ఆదివాసులపై దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదివాసి ఉద్యోగులకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాయం కృష్ణ, ఇండ్ల సురేష్, జానకమ్మ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చెయ్యాలి.

**- 30న భద్రాచలం ఐటిడిఏ ఎదుట రిలే నిరాహారదీక్షలు.**

**- వియవంతం చేయాలని కోరిన జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి.**

**వెంకటాపురం సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం 5 వ షెడ్యూల్ భూభాగంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో లంబాడీలు ఉపాధ్యాయులుగా చెయ్యడానికి వీలులేదని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం.సాయి డిమాండ్ చేశారు.శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా ఆయన ఈ విధంగా తెలిపారు.లంబాడీలు ఏజెన్సీ ప్రాంతంలోకి బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా ఉద్యోగ అవకాశాలు పొందుతూన్నారని,అందువల్ల ఆదిమ తెగల ఆదివాసులకు తీరని అన్యాయం జరుగుతుందని తెలియజేశారు.లంబాడి ఉపాధ్యాయులను ఏజెన్సీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి బదిలీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒరిస్సా,ఛత్తీస్గఢ్ రాష్ట్రాలలో బీసి,ఓసి లుగా ఉన్న లంబాడీలు తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు ఎస్టీలు చలామణి అవుతున్నారని అన్నారు.ఓటు బ్యాంకు రాజకీయం కోసం ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం1976లో ఓటు బ్యాంకు కోసం వలస వచ్చిన బీసీ,ఓసీలను ఎస్టీ జాబితాలో చేర్చి ఆదివాసులకు న్యాయం జరిగేలా చేశారని అన్నారు.పార్లమెంటు చట్టాలు ఏజెన్సీ ప్రాంతంలో అమలు కాకుండా ముఖ్య పాత్రపోషిస్తుంది లంబాడిలేనని గతంలో భద్రాచలం నియోజకవర్గం పార్లమెంటు సీటును రాజకీయ,ఆర్థిక బలంతో మహబూబాబాద్ తరలించడంలో లంబాడీలు ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు.భద్రాచలం ఆదివాసీల భూభాగమని ఆ భూభాగాన్ని లంబాడీలు తెలంగాణకు వలసలు వచ్చాక ముక్కలు,చెక్కలుగా చేశారని మండిపడ్డారు.ఆదివాసీల పార్లమెంటు చట్టమైన పీసా,1/70 చట్టాలని ఆదివాసీల భూ సమస్యలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 30న భద్రాచలం ఐటిడిఏ ఎదుట జరిగే రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని గొండ్వాన సంక్షేమ పరిషత్ తరపున పిలుపునిచ్చారు.



# ఫారెస్ట్ అధికారిపై జరిగిన దాడిని ఖండించిన ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు

- వలస గిరిజనేతరుల నుండి రక్షణ కలిపించాలి
- నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని డిమాండ్
- ఆదివాసీల పైన జరిగే దాడులకు ప్రభుత్వ ఉదాసీన వైఖరే కారణం.

**వెంకటాపురం సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం వలస గిరిజనేతరుల దాడులతో ఆదివాసీలు నిత్యం భయాందోళనలకు గురి అవుతున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహా మూర్తి ఆరోపించారు.ఈ ఘటనను ఆయన శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా ఖండించారు.తాడ్వాయి మండలంలోని దామరవాయి అడవుల్లో విధుల్లో ఉన్న ఫారెస్ట్ అధికారి పైన గిరిజనేతరుడు దాడి చేయడాన్ని నర్సింహా మూర్తి తీవ్రంగా ఖండించారు.ఆదివాసీల పైన దాడులు నిత్య కృత్యం అవుతున్నాయని అన్నారు. అర్ధరాత్రి భారీ యంత్రాలతో దట్టమైన అడవులను తొలిగిస్తూ ఉండగా అడ్డు వచ్చిన సోలం.శరత్ పైన ఇనుప రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేసిన గున్న. సూరజ్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విధి నిర్వహణలో దుండగుల చేత అత్యంత దారుణంగా దాడి చేయబడిన సోలం.శరత్ కు మెరుగైన చికిత్స అందించాలని అన్నారు. ప్రభుత్వం దోషిని శిక్షించడంలో చిత్త శుద్ధితో వ్యవహరించాలని కోరారు.సూరజ్ రెడ్డి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసినప్పటికి రెవిన్యూ అధికారులు ఎందుకు అతని పైన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీ మహిళల పైన దాడులు పెరుగుతున్నాయని



అన్నారు.రాష్ట్రంలోని ఆదివాసీలకు కనీస రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆదివాసీ ఉద్యోగి పైన జరిగిన దాడికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.రాష్ట్రంలోని ఆదివాసీల పైన జరిగే వరుస దాడులకు ప్రభుత్వ ఉదాసీనత వైఖరే ప్రధాన కారణమని అన్నారు.ఇది ఆదివాసీ సమాజం పైన జరిగిన దాడిగా అభివర్ణించారు.వలస నిరోధక చట్టానికి విరుద్ధంగా షెడ్యూల్డ్ ప్రాంతాల్లోకి వచ్చిన వలస వాదులను తక్షణమే మైదాన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు.వలస వాదుల కారణంగా ఆదివాసీల సంస్కృతి,సాంప్రదాయాలు విచ్ఛిన్నం అవుతున్నాయని,గిరిజన ప్రాంత సంపద మొత్తం కొల్లగొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దు

-40 ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి నోటీసులు ఇవ్వడం తగదు

-ఆందోళన చెందుతున్న ప్రజలు

-గత సర్పంచుల హయాంలోనే ఆక్రమణలు

-స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు నష్టం కలిగించేలా నాయకుల చర్యలు

-తాజా మాజీ సర్పంచ్ బట్టు శ్రీను

**కేసముద్రం, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**

కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీ పరిధిలో నాలాలు ఆక్రమించారని పేర్కొంటూ ప్రజలకు అధికారులు నోటీసులు ఇవ్వడం సరికాదని తాజా మాజీ సర్పంచ్ బట్టు శ్రీను అన్నారు. కేసముద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేసముద్రం స్టేషన్ పరిధిలో కట్టు కాలువ, మార్కెట్ రోడ్, సంతోష్ నగర్ కాలనీ, అంబేద్కర్ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు ప్రాంతాల్లోని సుమారు 400 ఇళ్లకు గ్రామపంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారని తెలిపారు. నాలాలను ఆక్రమించారని, ఏడు రోజుల్లోగా ఖాళీ చేయాలని, లేదంటే కూల్చివేస్తామని ఆ నోటీసుల్లో పేర్కొన్నారని చెప్పారు. గత 40 ఏళ్లుగా ఆయా ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలు ఇళ్ళు, షాపులు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. అందులోనూ గత సర్పంచుల హయాంలోనే నాలాల ఆక్రమణ జరిగిందని చెప్పారు. తిరిగి మళ్లీ వారే నోటీసులుజారీ చేసేందుకు అధికారులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.నోటీసులు అందుకున్న వారుతమ ఇళ్ళను ,షాపులనుకోల్పోతామనితీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ఇదే జరిగితే ప్రత్యక్షంగా 2000 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన



వారు తమ ఇళ్ళను, షాపులను కోల్పోతారని, పరోక్షంగా 5000 మంది ప్రభావితం అవుతారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఇక్కడ కొంతమంది నాయకుల ప్రోత్సాహంతో అధికారులతో నోటీసులు ఇచ్చేలా చేశారని ఆరోపించారు. ఈ నోటీసులపై సదరు నాయకులు ఎలాంటి స్పందన లేకుండా ఉండడమే ఇందుకు నిదర్శనమని ఆరోపించారు. ప్రజలకు అనుకూలంగా లేకుండా పార్టీకి నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్న నాయకులను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఇచ్చిన నోటీసులను వెంటనే వెనుక తీసుకోవాలని, లేనిపక్షంలో నిరుపేద ప్రజలతో ప్రజా ఉద్యమాన్ని చేసేందుకు కూడా వెనుకాడబోనని స్పష్టం చేశారు.

## అటవీ శాఖ ఉద్యోగులపై దాడులు చేసిన దుండగుల పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలి

-మాల ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్.

**ఏటూరు నాగారం ,సెప్టెంబర్ ,(ప్రజా జ్యోతి)**

విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై ఎవరైనా దాడులు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మాల ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్ డిమాండ్ చేశారు ఏటూరు నాగారం మండల కేంద్రంలో స్థానిక పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూగురువారం తాడ్వాయి మండలం దామరువాయి అటవీ ప్రాంతంలో అటవీ శాఖకు చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్రులపై దాడి చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని కోరారు. దాడి చేయడం అమానుషమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోని , ప్రభుత్వ ఉద్యోగుల భద్రతపై ముందస్తు చర్యలు తీసుకోవాలిని కోరారు.గతంలో ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ రావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముదిగొండ ప్రాంతంలో అడివిశాఖ అధికారిపై దాడులు చేయడం ద్వారా రేంజ్ అధికారి చనిపోవడం జరిగింది వారి యొక్క కుటుంబం వీధిన పడింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రోత్ మేళా



**చిట్యాల (ప్రజాజ్యోతి )సెప్టెంబర్ 27 :**

పోషణ మాసోత్సవాలలో భాగంగా మండలంలోని గిద్దె ముత్తారం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రోత్ మేళా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల ఎత్తు బరులను సరి చూశారు పోషణ మాసం ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. మౌనిక సూపర్వైజర్ జయప్రద హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయప్రద మాట్లాడుతూ బాలింతలు గర్భిణులు పిల్లలు సమతుల్యమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు.

## మంత్రాల నేపంతో దారణ హత్య



**ఇనుగుర్తి సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):**

మంత్రాల నేపంతో వ్యక్తిని కిరాతకంగా హత్య చేసిన ఘటన ఇనుగుర్తి మండలంలోని చెట్లముప్పారం లో చోటు చేసుకుంది.చిన్న ముప్పారం గ్రామానికి చెందిన మల్లం యాకయ్య (60)హత్యకు గురైన విషయాన్ని తొర్రూర్ సిఐ



జగదీష్,నెల్లికుదురు ఎస్సై సిహెచ్ రమేష్ బాబు తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. నెల్లికుదురు మండలం ఎస్సై సిహెచ్.రమేష్ బాబు కథనం ప్రకారం చిన్న ముప్పారం గ్రామానికి చెందిన మల్లం రాజు (45) అనే వ్యక్తికి 30 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.కుటుంబ సమస్యల వల్ల భర్తతో గొడవ పడి భార్య,పిల్లలు, పది సంవత్సరాల క్రితమే మల్లం రాజుకు దూరంగా ఉంటున్నారు. భార్యా పిల్లలు వదిలేయడం వల్ల మానసిక బాధతో మద్యానికి బానిసై నిత్యం మద్యం సేవించి వ్యక్తులను భయాందోళనకు గురిచేస్తుండేవాడు.అదే గ్రామానికి చెందిన మల్లం యాకయ్య (60) అనే వృద్ధుడు తనపై చేతబడి చేశాడని గత కొద్ది రోజులనుండి నిద్ర పట్టడం లేదు,ఆకలి అవడం లేదని,మృతుడి మీద అపోహతో శుక్రవారం తెల్లవారుజామున చెరువుకు వెళుతున్న వృద్ధుడి తల మీద మంచం పట్టెతో బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు.హత్య చేసిన నిందితుడిని గ్రామస్తులు పట్టుకొని త్రాడుతో చెట్టుకు కట్టేసి పోలీసులకు అప్పగించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న నెల్లికుదురు మండల ఎస్సై రమేష్ బాబు హత్య గావించిన యాకయ్య కుమారుడు మల్లం రమేష్ ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.మృతి చెందిన వృద్ధుడికి భార్య సోమక్క,కుమారుడు సురేష్,కూతురు నాగలక్ష్మీలు ఉన్నారు

# వర్గీకరణ పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టవద్దు

**-కేఆర్ నాగరాజు వర్ధన్నపేట ఎమ్మెల్యే పై అనుచిత వాక్యాలు సరికాదు.**

**-మాలల ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్.**



**ఏటూరు నాగారం, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)**

ఎస్సీ వర్గీకరణ పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టవద్దని మాలల ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్ అన్నారు ఏటూర్ నాగారం మండల కేంద్రంలో శుక్రవారం మాలల ఐక్యవేదిక ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం గౌరవ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై అనుచిత వాక్యాలు మాట్లాడిన ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు.కొందరు ఎమ్మార్పీఎస్ నాయకులు రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరికాదన్నారు.ఎవరి జాతి అస్తిత్వం కోసం వారు పనిచేయడం కోసం కలిసి వస్తుంటారు వారిని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకునే శక్తి ఎవరికీ లదు. మీ వర్గాల వైపున దామోదర రాజనర్సింహా కావచ్చు కొంతమంది ఎమ్మెల్యేలు గతంలో కానీ ఇప్పుడు గాని ఎన్నో ప్రయత్నాలు ప్రత్యక్షంగా చేసిన మేము ఏ రోజు కూడా వారిని ఒక్క మాట కూడా అనలేదు. కానీ పని కట్టుకొని ఈరోజు ఒక ఎమ్మెల్యే బయటికి వచ్చినందుకు కేఆర్ నాగరాజు వర్ధన్నపేట ఎమ్మెల్యే గారిని అడ్డుకోవడం కోసం కావాలని ఉద్దేశపూర్వకంగా ఇలాంటి అనుచిత వాక్యాలు చేస్తున్నారని అన్నారు ఆశాస్త్రీయమైన లెక్కలు వర్ధన్నపేట నియోజకవర్గంలో మాలల ఓట్లు 6000. ఉంటాయి మాదిగల ఓట్లు 60000 ఉంటాయని ఏదైతే మాట్లాడుతున్నారో అది హాస్యపదంగా ఉంది. నిజంగా కూడా 60 వేల ఓట్లు ఉంటే గతంలో గౌరవ మందా కృష్ణ మాదిగ గారు నిలబడ్డప్పుడు కూడా డిపాజిట్ ఎందుకు రాలేదో ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరుతున్నాం.ఈరోజు ఎవరి ఓట్లు ఎక్కువ తక్కువ అనేది కాదు ఎవరు నిజాయితీగా ఉన్నారు. సమస్యల కోసం ఎవరు స్పందిస్తున్నారు. ఎవరి వెంట ప్రజలు ఉన్నారు. ఎవరి వెంట దళితులు ఉన్నారు. ఎవరి వెంట మాలలు ఉన్నారు. ఎవరి వెంట మాదిగలు ఉన్నారు. అనే విషయం ఒకసారి గుర్తు తెచ్చుకోని మసులుకోవాలి. దయచేసి రెచ్చగొట్టే ప్రకటనలు ఎవరు కూడా చేయకండి. మాల మాదిగల మధ్య సున్నితమైన అంశం ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గుండాల రఘు. కరంచంద్ గాంధీ. వేల్పుల సమ్మక్క. కొమ్మిరి రమేష్. కాళ్ళ రామకృష్ణ . హరికృష్ణ. మాదరి మధు మాదరి రాంబాబు. లక్ష్మీనారాయణ. రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

# హాస్టలను సందర్శించిన ఎ.ఎస్. డబ్ల్యూ. ఓ. అధికారి.



**హనుమకొండ,సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి ప్రతినిధి :**

హనుమకొండ షెడ్యూల్ కులాల వసతి గృహాలను శుక్రవారం పర్యవేక్షణ అధికారి అయిన ఎస్.వెంకట రెడ్డి గారు సందర్శించడం జరిగింది. పర్యవేక్షణలో భాగంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజన సదుపాయాలు, పరిశుభ్రమైన వాతావరణం మరియు సరైన సమయపాలన పాటించాలని వార్డెన్స్ సూచనలు చేశాడు. విద్యార్థులు ప్రవేట్ బిల్డింగ్స్ ఉండడం వల్ల సరైన సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే దానిపై పునరాలోచన చేసి ప్రభుత్వ హాస్టలను నిర్మాణం చేసి డైనింగ్ హాల్, టీవీ, ఇంటర్నెట్ మరియు లైబ్రరీ వంటి సదుపాయాలు కల్పిస్తే విద్యార్థుల అభివృద్ధిలో చాలా మెరుగ్గా ఉంటారని అన్నారు. విద్యార్థులు పోషకాహార లోపంతో ఇబ్బంది పడుతున్నారని విపరీతంగా పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ప్రకారం మెస్ ఛార్జీలు కూడా పెంచి మెనూలో క్వాలిటీ పెంచే విధంగా ఉండి విద్యార్థులకు సమతుల ఆహారం అందే విధంగా ఉండాలని ఆయన సూచించారు.

# పోషణ లోపం లేకుండా ఉండే గ్రామాలే అంగన్వాడీల లక్ష్యం కావాలి

**-అంగన్వాడీ సూపర్వైజర్ మాధవి**



**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి:**

పోషణ లోపం లేకుండా ఉండే గ్రామాలే అంగన్వాడీల లక్ష్యం కావాలని అంగన్వాడీ సూపర్వైజర్ మాధవి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని వేములపల్లి అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ లెవెల్ లో శుక్రవారం పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అంగన్వాడీ సూపర్వైజర్ మాధవి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు తీసుకోవాలని, అలా తీసుకున్నప్పుడే బాలింతలు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారన్నారు. గ్రోత్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పిల్లల బరువులను తీయడం, అలాగే వయసుకు తగిన బరువు..ఎత్తుకు తగిన బరువు లేని వారిని గుర్తించి తీవ్ర పోషణ లోపంతో కూడిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో బాలాంతం ప్లేస్ ఇచ్చి గృహ సందర్శన ద్వారా పిల్లలకు, వారి తల్లులకు సరైన పోషకాహారం ఇవ్వాలని అంగన్వాడీలకు ఆమె తగు సూచనలు చేశారు. అలాగే పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి మెడికల్ ఆఫీసర్ తోని ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, స్కూల్ టీచర్లు, ఆశాలు, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఖోఖో జట్టు కి నిర్వాహకుడిగా శివకుమార్

**-పాత ఇస్సిపేట గ్రామవాసికి జాతీయస్థాయిలో అరుదైనా గౌరవం**



**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి:**

మండలం లోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పాడుగుల సంపత్-రాజేశ్వరి లా కుమారుడు పాడుగుల శివకుమార్ సెప్టెంబర్ నెల 13నుంచి 15వరకు రాష్టస్తాయి ఖోఖో పోటీలకు నిర్వాహకుడిగా చేసి రాష్టం మొత్తం తనవైపు మల్లెల చేసాడు. ఆ పోటీలకు వచ్చిన రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, కార్యదర్శి, నాతి కృష్ణమూర్తి, %శ్రీ% హైదరాబాద్ జిల్లా ఖోఖో సంఘం, పులి కిషోర్, పోషప్ప తన ప్రతిభ గుర్తించి జాతీయ స్థాయి ఖోఖో జట్టుకి నిర్వాహకుడిగా ఎంపిక చేసారు ఈ నెల 28నుండి అక్టోబర్ 2వరకు జూర?ండ్ రాష్టంలోని సిందేఘా జిల్లాలో జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు తెలంగాణ జట్టు కి నిర్వాహకుడిగా ఎంపిక చేసారు. ఈ విధంగా శివకుమార్ మాట్లాడుతూ.. తన కి సహకరించిన తాను పనిచేసే పాఠశాల యాజమాన్యానికి, తల్లితండ్రులకి ఖోఖో సంఘానికి కృతజ్ఞతలు తెలిపాడు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు

**వెంకటాపురం సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులు కట్టుదిట్టమైన నిఘా పెంచారు.శుక్రవారం ములుగు జిల్లా-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు ప్రాంతం యాకన్నగూడెం గ్రామ సమీపంలో వెంకటాపురం సి.ఐ బండారి.కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు.చర్ల-వెంకటాపురం ప్రధాన మార్గంలో రాకపోకలు సాగిస్తున్న వాహనాలను నిలిపి అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించారు.ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ తనిఖీల్లో ఎస్సై కొప్పుల.తిరుపతిరావు, సివిల్ పోలీసులు,సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.



# బార్ అండ్ రెస్టారెంట్ ను తలపిస్తున్న ఫుడ్ కోర్ట్



-మందువిందుఅన్ని ఇందులోనే
-పర్మిషన్ లేకుండానే ఫుల్ టైమ్ మందు
-చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు
-పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
-చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న పోలీస్ యంత్రాంగం
-కన్నెత్తి చూడని ఫూడ్ ఇన్స్పెక్టర్
-మున్సిపాలిటీ నుండి అనుమతులు ఉన్నాయా... లేవా..?

నర్సంపేట:ప్రజాజ్యోతి :

నర్సంపేట పట్టణంలో వరంగల్ రోడ్డులో గల ఫస్ట్ హార్ట్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఎలాంటి పర్మిషన్ లేకుండానే వెలిసిందని విమర్శలు వస్తున్నాయి..? ఇందులో మందు బాబులకు కావాలసిన మందుతో పాటు చికెన్, మటన్, ప్రాన్స్, చేపలు, ఫ్రై అని రకరకాల పేర్లతో నాసిరకం ఫుడ్ చేస్తూ అధిక ధరలు వసూళ్లుచేస్తున్నారు. ఇలాంటి ఫుడ్ కోర్ట్ పై పలు శాఖల సంబంధించిన అధికారులు ఎలాంటి తనికీలు నిర్వహించక పోవడం నిర్వాహకులు ఇష్టరాజ్యలో గా వ్యవహారిస్తున్నారని పలువురు అంటున్నారు. ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న కొంతమంది ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు




వ్యాపారం శృతి మించుతోంది.తొలుత చిన్న చిన్నగా ప్రారంభమైన దాబాలు క్రమేపీ బార్ల లాగా మారుతున్నాయి.దాబాల్లో కేవలం ఆహార పదార్థాలు మాత్రమే లభిస్తాయని బోర్డులు పెడుతున్నప్పటికీ లోపల మాత్రం విందుతో పాటు మందు సైతం దొరుకుతుంది. అధికారికంగా లైసెన్సులు ఉన్న వైన్సులే రాత్రి 9.30 గంటల వరకు మాత్రమే తెరిచి ఉండాలనే నిబంధనలున్నాయి.

దాబాలువిరుద్ధంగా

కానీ ఇందుకు విరుద్ధంగా నిర్వహిస్తున్న దాబాలు మాత్రం అర్ధరాత్రి వరకు వెళ్లిన ఏ బ్రాండ్? కావాలంటే ఆ బ్రాండ్? లభిస్తుంది. కానీ ధర మాత్రం వారు నిర్ణయించినంత ఇవ్వాల్సిందే. దాబాకు వెళ్లి ఆర్డర్? చెస్తే చాలు కూర్చున్న చోటుకే విందుతో పాటు మందు కూడా వస్తుందంటే దాబాలు ఏ మేరకు యథేచ్ఛగా నడుస్తున్నాయంటే అర్థం చేసుకోవచ్చు. దాబాలు ఉదయం నుంచి రాత్రి వరకు నడవాలంటే కొంతమంది అధికారులకు మామూళ్లు అందుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగుతున్న ఈ తంతుపై పూర్తిగా నిఘా కరువైందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అధికారులపై ఆరోపణలు.

అక్రమ మద్యాన్ని అరికట్టడంతో పాటు అర్ధరాత్రి వరకు నడుస్తున్న దాబాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే ఈ దందాను ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన రహదారి వెంబడి ఉన్న ఈ దాబాల దందాపై ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అంగన్వాడి కేంద్రాలను వినియోగించుకోవాలి

- పోషణ మాసం సమావేశంలో తాహాసిల్దార్ సైదులు

మరిపెడ,సెప్టెంబర్27 (ప్రజాజ్యోతి) :



అంగన్వాడి కేంద్రాలను గర్భిణీ స్త్రీలు బాలింతలు తప్పకుండా వినియోగించుకోవాలని అందులో లభిస్తున్న ఫుడ్ బయట ఎక్కడ దొరకదని మరిపెడ తహసిల్దార్ డీ.సైదులు సూచించారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆడిటోరియం లో మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి సిడిపిఓ సిహెచ్ ఎల్లమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ డీ సైదులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోత్ రవి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో బాలమృతం పిండివల్ల పిల్లలకు గర్భిణీలకు ఎంతో శ్రేష్టకరంగా ఉన్నాయని తెలిపారు. అంతేగాక వారు అందిస్తున్న పాలు గుడ్లు పప్పు పిండి పదార్థాల ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది అన్నారు.ఆరోగ్య సూత్రాల ద్వారా ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వారందరినీ అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను తీసుకొచ్చి సంరక్షించుకోవాలని తాసిల్దార్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోత్ రవి నాయక్ మాట్లాడుతూ గర్భిణీలను నార్మల్ డెలివరీ కావడానికి ప్రోత్సహించాలని, పాలు గుడ్లు ఆకుకూరలు లాంటి చిరుధాన్యాలతో రక్తహీనత జబ్బులు రాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంతేగాక బిడ్డ పుట్టినప్పుడు ముర్రుబాలు పట్టించాలని ముర్రుపాలు అమృతంతో సమానమని డాక్టర్ రవి వివరించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం చేశారు. అంతేగాక అంగన్వాడి కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజ్యలక్ష్మి,రాణి,పద్మ, శ్రీదేవి,కవిత,రూబీనా బేగం, మండలంలోని అంగన్వాడి కేంద్రాలు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం..

-ఏఐసిసి ఎన్రోల్ సభ్యులు కడారి శ్రీనివాస్ యాదవ్



సంగెం,సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఐసిసి ఎన్రోల్ సభ్యులు కడారి శ్రీనివాస్ యాదవ్ అన్నారు.శుక్రవారం రోజున బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈసందర్భంగా కడారి శ్రీనివాస్ మాట్లాడుతూ..బాపూజీని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని,మూడేండ్ల వయస్సులోనే తల్లిని కొలిపోయి ఉన్నత విద్యను పూర్తి చేశాడని,చదువుతున్న వయస్సులో నుండే ఉద్యమాల్లో పాల్గొన్నాడనీ అన్నారు.తొలి,మలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారనీ తెలిపారు.నాలుగు ఉద్యమాల్లో పాల్గొన్న మహానేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని,ప్రజా ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి అని అన్నారు.సహకార సంఘాల గురించి ఆలోచించిన వ్యక్తి అని,చేనేత వస్త్రాలను ప్రచారం చేసిన వ్యక్తి అనిఅన్నారు.ఎమ్మెల్యేగా,మంత్రిగాపనిచేసి,మంత్రిపదవినితృణప్రాయంగావదిలినగొప్పత్యాగశిలీఅనికొనియాడారు.రాజకీయఅణిచివేత,బడుగ ం బలహీనవర్గాలకు ఎదుగుదలకు దోహద పడిన వ్యక్తి అని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆయన స్ఫూర్తితో నడుస్తుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలొ గుండేటి ఎల్లయ్య ఉన్నారు

# గాయపడిన గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్

నర్సంపేట/ప్రజాజ్యోతి :



దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామంలో తాటి చెట్టు పై నుంచి పడి కక్కెర్ల రాజు అనే గీత కార్మికుడు కాలు విరగడం జరిగింది. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహంలో రాజు గౌడ్ ను శుక్రవారం వారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గాయపడిన రాజు గౌడ్ వివరాలను బీసీ కార్పొరేషన్, ఆబకారి శాఖ కు పంపించడం జరుగుతుందన్నారు. గాయపడిన నిరుపేద కుటుంబం న కు చెందిన రాజు గౌడ్ కు ప్రభుత్వం హాస్పిటల్ ఖర్చులు, ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పోగాకు కృష్ణమూర్తి గౌడ్, మోకుదెబ్బ మండల ఉపాధ్యక్షులు కక్కెర్ల సాంబయ్య గౌడ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఎరుకొండ కరుణాకర్ గౌడ్,మాజీ అ ధ్యక్షులు పొగాకు వెంకటేశర్లు గౌడ్, చిట్టి సంఘం బొమ్మగాని సదానందం గౌడ్, ముత్యాల శ్రీనివాస్ గౌడ్,పొగాకు మొగిలి గౌడ్, పొగాకు సమ్మాలు గౌడ్, పొగాకు సదయ్య గౌడ్, నర్సంపేట మండలం మోకుదెబ్బ కార్యదర్శి దుపటి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## జంతువుల నుంచి వచ్చే వ్యాధుల పై అవగాహన తప్పనిసరి...

-సంగెం మండల పశువైద్యాధికారి వల్లె రాజు యాదవ్

-సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ప్రపంచ రేబిస్ దినోత్సవం"



**సంగెం,సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి) :**

మనిషి మనుగడలో పశువులు,జంతువులు ఒక భాగం అయ్యాయని,జీవనోపాధి కోసం కొందరు,మరికొంతమంది ఆసక్తితో ఇష్టంతో జంతువులను పెంచుతుంటారని సంగెం మండల పశు వైద్యాధికారి వల్లె రాజు యాదవ్ అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ రేబిస్ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ వల్లెరాజుయాదవ్ మాట్లాడుతూ..కళాశాలలోని విద్యార్థిని,విద్యార్థులకు రేబిస్‌వ్యాధివల్ల కలిగే పరిణామాలు అందుకు సంబంధించి,ముందస్తు ప్రజలు జంతువుల పట్ల ప్రధానంగా కుక్కకాటు వల్ల రేబిస్ వ్యాధి ఎలా సంక్రామిస్తుంది మనకు తెలియకుండా రేబిస్ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయి అనే అంశాల పట్ల విద్యార్థులకు సూచనలు చేశారు మండల కేంద్రంలోని ప్రజలకు అందుబాటులో ఉంటానని,ప్రజలు జంతు సంరక్షణ పట్ల వాటి వల్ల మానవుని పరస్పర సంబంధం పట్ల అవగాహనా కలిగి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవరావు,గ్రంథపాలకులురాజుకుమార్,అధ్యాపకులుబుచ్చిరెడ్డి,కువ ారస్వామి,యాకసాయిలు,నాగరాజు,అనిల్‌కుమార్,రాఖీ,మాధవి,సుధీ ర్‌కుమార్,అక్రమ్‌అలీ,కార్తీక్,రమాదేవి,విద్యార్థిని,విద్యార్థులుపాల్గొన్నార ు.

## వార్షికోత్సవ సభను విజయవంతం చేయండి

ఏ వై ఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు పుల్ల మల్లయ్య, జన్నే యుగేందర్



**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి:**

ఈ నెల 29ఆదివారం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరిగే అంబేద్కర్ యువజన సంఘం 48వ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్ లు పిలుపునిచ్చారు.శుక్రవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ దళితులపై మహిళలపై జరుగుతున్న సంఘటనలు అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని వారు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బందారి రాజు మండల నాయకులు రేనుగుంట్ల చందర్ బందారి కుమార్ పెరుక తిరుపతి బందారి బిక్షపతి చందర్ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కష్టాలు తీర్చేది ఎప్పుడు

-పలు కాలనీలలో వివక్ష చూపుతున్న అధికారులు

-సంబంధిత శాఖ కు మొరపెట్టిన ఫలితం శూన్యం

-హాస్టల్ విద్యార్థులకు తప్పని కరెంట్ తిప్పలు

-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ

**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో విద్యుత్ శాఖ పని తీరు సరిగా లేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో కరెంటు కష్టాలు ఉంటే పట్టించుకోవడంలేదని సంబంధిత అధికారులకు పలుమార్లు సమస్యని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం శూన్యం అన్నారు. మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ మరియు డబుల్ బెడ్ రూమ్ ఏరియాలో ఎస్సీలు, ఎస్టీలు ఉంటున్న కాలనీలో నిరంతరం కరెంటు కట్ చేయడంతో వృద్ధులు చిన్నపిల్లలు ప్రతి ఒక్కరు ఇబ్బంది పడే పరిస్థితిలు ఏర్పడుతున్నాయని కరెంటు లేకపోవడంతో రాత్రిపూట విషపు పురుగులు ఇళ్లల్లోకి వచ్చినా రోజులు ఉన్నాయని ప్రతిరోజు పదుల సంఖ్యలో కరెంట్ కట్ కావడం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అయన అన్నారు. ఓ పక్క కస్తూర్బా హాస్టల్ విద్యార్థులు సైతం నానా తంటాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ మహాదేవపూర్ కూతవేటు దూరంలో డబుల్ బెడ్ రూమ్ ఉంటే మారుమూల ప్రాంతానికి కన్నా అధ్వానంగా కరెంటు కట్ చేస్తుంటే విద్యార్థులు చదువుకోలేక చిన్నపిల్లలు దోమలకు విషపురులకు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని సంబంధిత అధికారులు మాత్రం చూసిచూసన్నట్లుగా చిన్న చూపు చూస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ విమర్శించారు. అదే కాకుండా ఈ సమస్యని పరిష్కరించమని ఏఈ తో పాటు ఏ డి ఈ ని కూడా సంప్రదించగా ఈ సమస్యకు పరిష్కార మార్గం లేదని బడ్జెట్ లేదని దాటవేస్తున్నారు.ఈ ప్రాంతాన్ని చిన్నచూపు చూడడం సరికాదని మండల కేంద్రానికి సమీప దూరంలో కస్తూర్బా స్కూలు విద్యార్థులు సదువుకోవడానికి కూడా కరెంట్ ఇవ్వకపోతే ఎలా చదువుతారని అయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కరెంట్ కట్ అయితే అధికారుల ఉద్యోగాలు తీసేస్తామన్న ప్రభుత్వం ఈ శాఖ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని డబుల్ బెడ్ రూమ్ ఏరియాలో కరెంటు కష్టాలు లేకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మహాదేవపూర్ లైన్ కు కనెక్ట్ చేసి ఈ ప్రాంత కరెంటు కష్టాలు తీర్చాలని హాస్టల్ విద్యార్థుల చదువులకు ఆటంకం కల్గించ వద్దని ఎమ్మార్పీఎస్ నాయకులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఇలానే పునరావృతమైతే ఆఫీసుని ముట్టడిస్తామని హెచ్చరించారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు





**కేసముద్రం, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమం బీసీ జాక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జాక్ చైర్మన్ కొలిపాక వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వతంత్ర సమరయోధు ల క్విట్ ఇండియా ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాల్గొన్నారు. న్యాయవాద వృత్తినిచేపట్టినదని,తెలంగాణ స్వతంత్ర సమరంలో పోరాటం పాల్గొని తన యొక్క శక్తి యుక్తులను ప్రదర్శించి, తెలంగాణ ఉద్యమాన్ని ఉన్నత స్థితిలో తీసుకొచ్చినాడు. తన యొక్క ఇంటిని తెలంగాణ ఆఫీసుకు జలదృశ్యంగా ఇచ్చినవాడుగొప్ప మేధావి,మంత్రి,ఎమ్మెల్యే ఉపముఖ్యమంత్రిని తృణప్రాయంగా వదిలిన గొప్ప త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనలోరానున్న బీసీ ఉద్యమంలో బీసీ అంతా ఎగతాడి మీదికి వచ్చి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల నరసయ్య గారు, మామిడాల శ్రీనివాస్ గారు, ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి కంచెం వెంకన్న గారు ,పోకల శ్రీనివాస్ గారు మేరు సంఘం నుంచి రాయబారపు సురేందర్, చామకూర నరసయ్య, మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద గోపి, గండి శ్రీనివాస్ ,సామల లక్ష్మీనారాయణ, అంబటి నాగమల్లు,గుబ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ లో కొండ బాపూజీ జయంతి వేడుకలు .

వ్యవసాయ మార్కెట్ కమిటీ కేసముద్రంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జన్మదిన పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కే. అమరలింగేశ్వరరావు ,గ్రేడ్ 3 రాజేంద్రప్రసాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు చిదురాల వసంతరావు, ఓలం రమేష్ , ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఓలం ప్రభు కిరణ్ , మరియు కోశాధికారి రమేష్ ,ఆకాష్ , మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## రేవూరి చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ బుక్స్ అందించిన వేల్పుల సురేష్ యాదవ్

**గీసుగొండ,సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**



ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ ఆదర్శ గ్రామము గంగాదేవిపల్లిలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు వేల్పుల సురేష్ యాదవ్ నోట్ బుక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,సీఈఓ రాంరెడ్డి,డి అర్ డివో కౌసల్యాదేవి,డిఈవో జ్ఞానేశ్వర్,పర్యటక శాఖ అధికారి శివాజీ,మండల ప్రత్యేక అధికారి సురేష్,డి యల్పిఓ వేదవతి,తహసీల్దార్ ఎండి.రియయాజుద్దీన్,ఎంపిడిఓ కమలాకర్,ఎంపీఓ అదేపు ప్రభాకర్,ఏపిఓ సురేష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్,మాజీ ఎంపిపి భీమగాని సౌజన్య,పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురరెడ్డి,జిల్లా నాయకులు విరగోని రాజ్ కుమార్, తుమ్మన పల్లి శ్రీనివాస్,గ్రామస్థులు కూసం రాజమౌళి,గోనె మల్లారెడ్డి,రమేష్,పంచాయితి కార్యదర్శి సునీత,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర జ్వరంతో విద్యార్థి మృతి

- పాఠశాల యాజమాన్యం పైన చర్యలు తీసుకువాలి.
- విద్యార్థి కుటుంబానికి పది లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.

వెంకటాపురం సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :



ములుగు జిల్లా ఇంచర్ల ఆశ్రమ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న కోరం.చరణ్ తీవ్ర జ్వరంతోశుక్రవారం చనిపోయాడు.రాజన్నపేట గ్రామంకన్నాయిగూడెం మండలలానికిచెందిన కోరం.చరణ్గతకొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూఉండడంతో పాఠశాలయాజమాన్యం తండ్రికి చరవాణి ద్వారా తెలపడం జరిగింది.దీనితో తండ్రి తన కొడుకుని వరంగల్ హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళేక్రమంలో చనిపోవడం జరిగిందని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ తెలిపారు.దీని అంతటికి కారణం పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంమే నని,దీన్ని ఆదివాసీ విద్యార్థి సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇందులో ఐటీడీఏ పీవో నిర్లక్ష్యం ఉందని ఆరోపించారు. ప్రాజెక్ట్ అధికారి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్న ఆశ్రమ పాఠశాలలగురించిపట్టించుకోలేదని,ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులు రాత్రి పూట స్థానికంగా ఉండడం లేదని అన్నారు.ఆశ్రమ పాఠశాలల పైన ప్రాజెక్ట్ అధికారిణి పర్యవేక్షణ లోపం స్పష్టంగా ఉందన్నారు.గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధ పడుతూ ఉంటే మెరుగైన వైద్యం ఎందుకు చేపించలేదని ప్రశ్నించారు.గిరిజన మంత్రిసొంతజిల్లాలోఇలాంటిఘటనలుజరగడందారుణంఅన్నారు.జిల్లాలోనిఅన్నిఆశ్రమపాఠశాలల్లోజ్వరాలతోవిద్యార్థులుఇబ్బందులుపడుతున్నారని,ఇప్పటికైనా ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక రోగ్య పరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఆశ్రమ పాఠశాలల్లోచదువుతున్నవిద్యార్థులకు దోమతేరలు ఇవ్వాలని,ఏఎన్ఎంతో పాటు మందులు అందుబాటులో ఉంచాలన్నారు.చరణ్ మరణానికి కారణం అయిన వారందరి పైన తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. చరణం కుటుంబానికి పదిలక్షలు రూపాయలు ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మాస్టర్ జి డిగ్రీ కళాశాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.

-కుడా మాజీ చైర్మన్ సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్.

-ఆచార్య గడ్డం భాస్కర్.

హనుమకొండ జిల్లా కమలాపూర్,సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):

. హన్మకొండ హంటర్ రోడ్డులోని మాస్టర్ జి డిగ్రీ కళాశాలలో శు క్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు జరిగాయి.కొండా లక్ష్మణ్ బాపూజీ ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఈ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఈయన చేసిన కృషిని గుర్తించిన ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. రాజకీయ వేత్తగా బహుభాషా కోవిదుడిగా బాపూజీ చూపిన మార్గం ఆదర్శనీయమన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న సమరయోధుడు బాపూజీ అని ఆయన గుర్తు చేశారు. గైర్ ముల్కీ ఉద్యమంలో గర్జించిన తెలంగాణ వీరుడు బాపూజీ అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బ్రిటిష్ వారు, తెలంగాణలో నిజాం సర్కారు పాలిస్తుండేవారని నిజాం కు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన ఎందరో మహానుభావులు చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాం నిరంకుశ పాలనకు విముక్తి కల్పించేందుకు ముందుండి పోరాడిన వ్యక్తులు అని ఆయన గుర్తు చేశారు. ప్రొఫెసర్ గడ్డం భాస్కర్



మాట్లాడుతూ తెలంగాణాలో వెట్టి చాకిరి,బానిసత్వం అక్షరాస్యత లేని రోజుల్లోనే ప్రజలను ఐక్యం చేసి ఉద్యమానికి మార్గదర్శకుడైయ్యా దని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థుల్లో సాంకేతిక పరిజ్ఞాన్ పెరిగొనప్పటికి బీసీల్లో తగిన ప్రాధ్యాన్యత లేక పోవడం శోచనీయమన్నారు. బాపూజీని కలిసిన తీపి జ్ఞాపకాన్ని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జీ. దామోదర్, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, రిటైర్డ్ డీ ఈ ఓ చంద్రమోహన్ సిహెచ్. సూర్యనారాయణ, అరవింద శర్మ, ఎం ఎం మూర్తి, కోమటి లక్ష్మీనారాయణ, బండ వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.

నర్సంపేట/ప్రజాజ్యోతి :



నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర ఓం ప్రకాష్ అన్నారు. సంఘ కార్యాలయంలో బాపూజీ 109 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.బడుగు బలహీనవర్గాల హక్కుల రక్షణ కోసం పోరాడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని చేనేతకులాల కోసం కాకుండా తెలంగాణ ప్రాంత ప్రజలహక్కుల కోసం మంత్రి పదవిని వదిలివేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు.ఈకార్యక్రమంలో సంఘ ప్రధానకార్యదర్శి కూచన శ్రీనివాసరావు ,కోశాధికారి శ్రీరాములశంకరయ్య, ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, కూచన రవిందర్,పెండెం వెంకటేశ్వర్లు,గాజుల సాంబయ్య ,సలహాదారులు గడ్డం రాజేందర్, యువజనసంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాముల కోటేశ్వర్ , పర్శ శ్రీధర్, గాజుల రాము కోదూరి రవి, పెండెం శివానంద్, కందగట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కట్ర్యాల హైస్కూల్ లో జోనల్ స్థాయి క్రీడా పోటీలు

వర్ధన్నపేట సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్ర్యాల, జిల్లా పరిషత్ హై స్కూల్ లో తేదీ 28-9-2024 శనివారం రోజున పర్వతగిరి, రాయపర్తి , వర్ధన్నపేట మండలాల జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడునని ఎస్జీఎఫ్ జోనల్ సెక్రెటరీ గుగులోతు సోమన్న, వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఖోఖో,కబడ్డీ వాలీబాల్ క్రీడాంశములలో అండర్-14 అండర్-17 కేటగిరిలలో బాల బాలికలకు వేరువేరుగా పోటీలు నిర్వహించబడతాయని పేర్కొంటూ, ఈ క్రింది సూచనలు ప్రధానోపాధ్యాయులు మరియు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పాటిస్తూ, తమ పిల్లలను పంపించాలని కోరారు.ఒక్కొక్క క్రీడాంశంలో ఒక్కొక్క కేటగిరీలో బాలబాలికల వారీగా ఒక్కొక్క పాఠశాల నుంచి ఇద్దరు చొప్పున పంపించగలరు. తేదీ 28-9- 2024(శనివారం)14 మరియు 17 సంవత్సరాల బాలికలకు, తేదీ 30-9-2024 (సోమవారం) న 14 . 17 సంవత్సరాల బాలురులకు పోటీలు నిర్వహించబడతాయి .పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9:00గంటలకు ప్రేయర్ టైం కు పంపించగలరు. క్రీడాంశములలో పాల్గొనే విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జారీ చేయు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రము తీసుకొని రాగలరు. విద్యార్థులు అందరికీ లంచ్ ఏర్పాటు చేయనైనది. అదనపు సమాచారం కొరకు 9441454178 ఫోన్ నెంబర్ను సంప్రదించగలరని సోమన్న ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలుగు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలి

-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డికి సోమనాథ కళా పీఠం విజ్ఞాపన



పాలకుర్తి, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):-

తెలుగు విశ్వవిద్యాలయంకు తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం పాలకుర్తిలో ఆమెకు ఒక వినతి పత్రాన్ని అందచేసింది. ఇందుకు ఝాన్సీ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు చెప్పి, తెలుగు విశ్వ విద్యాలయానికి సోమనాథుని పేరు పెట్టే విధంగా చూస్తానని ఆమె అన్నారు. విజ్ఞాపన అందించిన బృందంలో తాజా మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డా. రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు డా. మార్గం లక్ష్మీ నారాయణ, దేవసాని కృపాకర్, పోగు శ్రీనివాస్, మారం శ్రీనివాస్, భారత శ్రీనివాస్, మార్గం సాయి సందీప్ తేజ తదితరులు ఉన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారదా
- జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**

వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారదా అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం (అక్టోబర్ 01)సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శుక్రవారం వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ కూడలి వరకు నిర్వహించతలపెట్టిన ర్యాలీ (వాకతాన్)ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి సంక్షేమం కోసం కృషి సంబంధిత విభాగాల అధికారులు కృషి చేయాలని వృద్ధాప్యం లో ఉన్న తల్లి దండ్రుల పూర్తి బాధ్యత వారి పిల్లలదే అని వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవ చూపాలని వారి పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన, వరంగల్, వర్ధన్నపేట సీడీపీఓలు సూపర్ వైజర్ లు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అరుణా దేవి, హేమలత, ఎఫ్ ఆర్ ఓ అనిరుద్ యాదవ్, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది, వయోవృద్ధుల కమిటీ సభ్యులు, వృద్ధాశ్రమాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ గుండ్ల గడ్డ దేవి నవరాత్రుల మహోత్సవం



**జనగామ జిల్లా సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి ):-**

జనగామ గుండ్లగడ్డ కృష్ణ బావి గత 06 సంవత్సరాలుగా అమ్మవారి దీవెనలతో సుఖశాంతులతో అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రులు జరుపుకుంటున్నారం అమ్మవారి గుంజ కారకం జరిగింది 28 వార్డులో ఆ వాడకట్టు ప్రజలు పెద్దలు ప్రముఖులు పిల్లలు కోరిన కోరికలు నెరవేర్చే తల్లిగా తెలిపారు. గణేష్ యూత్ కమిటీ సభ్యులు గట్టు దామోదర్ ఎనగందుల శ్రీనివాస్ దుబాయ్ శేషు గుజనేని త్రియంబకేష్ చెల్లోజు నవీన్ కుమార్ ఆకుల నరేష్ గోగికర్ శివాజీ శ్రీకాంత్ కట్కూరి మహేష్ బొల్లం కార్తీక్ నార్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయి నేను చదువుకున్న బడిలో సేవ చేయడం పూర్వజన్మ సుకృతం కళ్లెపు సతీష్ కుమార్ గౌడ్

**దోర్నకల్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి :**

దోర్నకల్ మండలంలోని గొల్ల చర్ల గ్రామంలో నయారా ఎనర్జీ సాయి పెట్రోల్ బంక్ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లా అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షుడిగా కళ్లెపు సతీష్ కుమార్ గౌడ్ అధ్యక్షతనలో శుక్రవారం ముఖ్య అతిథులుగా డిడియం క్షితిష్ సాహు, ఎస్ ఓ అమిత్ ఉపాధ్యాయాయి పాల్గొన్నారు, ఈ సందర్భంగా కళ్లెపు సతీష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలు స్కూల్ కి రాగానే ఉట్టిపడుతున్నాయని వారు కొనియాడారు. నేను చదివిన స్కూల్లోనే సేవ చేయడం ఎంతో సంతోషాన్ని కనబరిచిందని ఆయన తెలిపారు. స్మార్ట్ ఎల్ఈడి టీవీ ప్రింటర్ ఒక కంప్యూటర్ స్కూల్ కి అందజేస్తానని వారు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో నయారా ఎనర్జీ సంస్థ వారు గ్రామ ప్రజలు గ్రామ సిబ్బంది ప్రతి ఒక్కరూ బాధ్యతగా పిచ్చి మొక్కలు చెత్త కాగితాలను సేకరించి క్లీన్ అండ్ గ్రీన్ చేశారు. పరిసరాలు పరిశుభ్రం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. స్వచ్ఛతా సేవా కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు.డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నుంచి పరిరక్షించుకోవచ్చని తెలిపారు. నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చని పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలోరిటైర్డ్ హెడ్మాస్టర్ నారాయణ రావు,దేశిని ఉపేందర్,చిరుమల రఘు,మేకపోతుల



రామస్వామి, కళ్లెపు అశోక్, పగిడిపల్లి రామకృష్ణ, మేకపోతుల సైదులు, చందమహేష్, పానుగంటి రామాచారి, లలిత, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరూధిని విరహం ఒక గొప్ప పౌరాణిక ప్రణయ గీతం ప్రోమో విడుదల

**జనగామ సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి):-**

అల్లసాని పెద్దన రచించిన మనుచరిత్ర అనే పౌరాణిక గ్రంథం నుండి తీసుకున్న వరూధిని ప్రవరాఖ్యుల ప్రణయ సన్నివేశాన్ని గేయ రూపంలో "వరూధిని విరహం" పేరున తెరకెక్కించారు. దీనికి సంబంధించిన ప్రోమో పోస్టర్ శుక్రవారంకవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో జనగామలో విడుదల చేసారు. ప్రముఖ కవి పెసరు లింగారెడ్డి . ఈ పాట "మనం ఛానల్ " ద్వారా యూట్యూబ్ లో శుక్రవారం నాడు విడుదల కానుంది.ప్రముఖ జానపద గాయకులు శిరీష, బొడ్డు దిలీప్ పాడిన ఈ పాటకు సాహిత్యాన్ని పెసరు లింగా రెడ్డి సమకూర్చగా,ప్రవీణ్ కాయితోజు స్వరకల్పన చేసి చక్కటి సంగీతాన్ని అందించారు.కేరళ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న సుందరమైన ప్రాంతాల్లో పాటను చిత్రీకరించి,ప్రేక్షకులకు హిమాలయ పర్వతాల అందాలను చూపించడం ద్వారా ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలోకి తీసుకు పోతారు లింగారెడ్డి.యూట్యూబ్ స్టార్స్ ప్రియా శర్మ, శ్రీకాంత్ నాయక్ వరూధిని - ప్రవరాఖ్యుల పాత్రలను పోషించి,తమ సహజ నటనతో ఆకట్టుకున్నారు. అప్పుడప్పుడు సందేశాత్మక పాత్రలలో నటిస్తున్న పెసరు లింగారెడ్డి కూడా ఒక ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. ఈ పాటలో.ఆశల సాయిదీప్ అందమైన సినిమాటోగ్రఫీ,మహిపాల్ నాయక్ చక్కని కొరియోగ్రఫీ అందించగా, లింగప్ప మేకప్ కళాకారులను అద్భుతంగా ప్రదర్శింప చేసింది.కర్ణాటక రాష్ట్రానికి చెందిన సీసీఆర్టీ



అధ్యక్షులు చిన్నప్పగౌడ శిష్యులు నలుగురు అమ్మాయిలు గాంధర్వ కన్యలుగా నటించి మంచి నృత్యాన్ని ప్రదర్శించారు.మొత్తానికి సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తూ,సుమధుర సుస్వర సంగీతాన్ని సమ్మిళితం చేసి,అందమైన ప్రదేశాలను ప్రేక్షకులకు చూపిస్తూ,ఒక అద్భుతమైన,ఆహ్లాదకరమైన పాటను అందించిన పెసరు లింగారెడ్డికి అనేక మంది సాహితీ విమర్శకుల నుంచి ప్రశంసలు వెల్లివిరుస్తున్నాయి. మనం ఛానల్ ద్వారా యూట్యూబ్ లో వస్తున్న ఈ పాటను మనమందరం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రముఖ కవులు,కళాకారులు జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి,లగిశెట్టి ప్రభాకర్, చిలుమోజు దక్షిణామూర్తి, కొట్టె శ్రీలత,బుదారపు లావణ్య కోరారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

-టేకుమట్లకాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు కోటగిరిసతీష్ గౌడ్.

**టేకుమట్లసెప్టెంబర్27 ప్రజాజ్యోతిన్యూస్ :**



విద్యార్థిని,విద్యార్థులు చదువుతోపాటుక్రీడల్లో రాణించాలనికాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు కోటగిరిసతీష్ గౌడ్ అన్నారు.టేకుమట్ల ప్రభుత్వఉన్నత పాఠశాలమైదానంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్నమండల స్థాయికబడ్డీ,కోకో, వాలీబాల్,(అండర్14టు17) క్రీడాపోటీలకుహాజరై ఆయనక్రీడాకారులను పరిచయంచేసుకొని ఆటలనుప్రారంభించి తిలకించారు. ఈసందర్భంగా మండలంలోనిఅన్ని ప్రభుత్వపాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిమండల స్థాయిలోఅత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో క్రీడా నైపుణ్యంప్రదర్శిస్తూ అత్యున్నతస్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూఅందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు. క్రీడల్లోప్రతిభ కనబరిచినవారిని అభినందించిజ్ఞాపకలు అందజేశారు.ఈసందర్భంగాముఖ్య అతిథిగాహాజరైన కోటగిరిసతీష్ గౌడ్ ను ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పూలమాలవేసి శాలువాతోఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఎంఈఓ చిదిరాలసుధాకర్,కాంగ్రెస్ పార్టీజిల్లా ప్రధానకార్యదర్శి వైనాలరవీందర్,జిల్లా నాయకులుకత్తి సంపత్,మాజీ ఎంపీటీసీలపోరం మండలఅధ్యక్షులు సంఘీరవి,మాజీ సర్పంచ్ల పోరంమండల అధ్యక్షులుగునిగంటి మహేందర్,కాంగ్రెస్ పార్టీ మండలకోశాధికారి శాస్త్రాలకిరణ్, నాంపల్లివీరేశం,కోయల చిరంజీవితదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు అండగా ఉంటాం





**- అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ,ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ**
**- దుండగుల దాడిలో గాయపడ్డ వారిని హాస్పిటల్ లో పరామర్శించిన మంత్రి**
**- మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్, గంగారం సెక్షన్ పరిధిలోని దామరవాయి బీట్ -2 లోని అటవీ ప్రాంతంలో దుండగుల దాడిలో గాయపడి, వరంగల్ ములుగు రోడ్ లోని గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్ర లను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ పరామర్శించారు. శుక్రవారం మధ్యాహ్నం హాస్పిటల్ కు చేరుకుని వారు చికిత్స పొందుతున్న వార్డులోకి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దుండగులతో ఘర్షణకు దారి తీసిన పరిస్థితులను డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ మంత్రి సురేఖకు వివరించారు. చికిత్స పొందుతున్న అటవీ అధికారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసానిచ్చారు. వారికి జరిపిన పరీక్షలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులతో చర్చించారు. మెరుగైన చికిత్సను అందించాలని వారికి సూచించారు. వారు పూర్తిగా కోలుకునే దాకా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని డిఎఫ్ఓ ను మంత్రి సురేఖ ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, అటవీ సంపద పరిరక్షణే ధ్యేయంగా సైనికుల్లా పోరాడుతున్న అటవీ అధికారులు, సిబ్బందిని ఇబ్బందులకు గురిచేసేవారు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. అడవుల పరిరక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న అటవీ సిబ్బందిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. అటవీ అధికారులపై జరుగుతున్న దాడులు, వారు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ దిశగా చేపట్టాల్సిన సంస్కరణలపై సీఎం రేవంత్ రెడ్డి, అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చిస్తానని మంత్రి తెలిపారు. అటవీ అధికారులపై దాడికి తెగబడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## కోదండరామ సేవా కమిటీ ఆధ్వర్యంలో4కుటుంబాలకు చేయూత

**గంగా సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి) :**

గంగారం మండల కేంద్రంలోని కోమట్లగూడెం గ్రామంలోనిదకోదండరామ సేవా కమిటీ చైర్మన్ సైప సురేష్ వైస్ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్ ఆదేశాల మేరకు చింతగూడెం గ్రామంలో నాలుగు కుటుంబాలకు సేవా కార్యక్రమం చేయడం జరిగింది ఇటీవలే అకాల మరణం చెందిన ధనసరి ఎర్రయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది అదేవిధంగా ఇర్ప శంకరయ్య కూతురు ఇర్పా లత నడవలేని స్థితిలో ఉండడంతో ఆమెకు వీల్ చైర్ ఇవ్వడం అదేవిధంగా ఇర్పా సరోజన వీరస్వామి బోల్లి సమ్మక్కబోల్లి సమ్మయ్య వీరికి వినికిడి మిషన్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కోదండరామ సేవా కమిటీ గ్రంథాలయం చైర్మన్ పల్లె సురేష్ గంగారం మండలం మాజీ జడ్పిటిసి ఈసం రమసురేష్ చింతగూడెం మాజీ సర్పంచ్ ఇర్ప సూరయ్య జంగాలపల్లి మాజీ సర్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ కోదండరామ సేవా కమిటీ డైరెక్టర్ గోగ్గల లక్ష్మయ్య గారు కోదండరామ సేవా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ గిరగాని రవి కూనూరు అశోక్ కొండూరు సంతోష్ కోదండరామ సేవా కమిటీ డైరెక్టర్ మిత్రులు విరగని శశికుమార్ కొండూరు ప్రకాష్ పూణేం వినయ్ కుమార్ దుర్గం ప్రభాకర్ వీరగాని పవన్ కళ్యాణ్ గోగ్గల దిలీప్ పిడబోయిన హరికృష్ణ నగరబోయిన కృష్ణ దుర్గ మహేష్ చెన్నూరి శ్రీనివాస్ జాడి రాజుకోటి తదితరులు పాల్గొన్నారు.







## చిన్నారులను ఆశీర్వదించిన నాగుర్ల

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి :**

హనుమకొండలోని కె ఆర్ గార్డెన్స్ లో గుండ్ల సింగారానికి చెందిన కౌడగాని లక్ష్మీ శ్యామ్ రావు దంపతుల పుత్రిక హర్షితకు నూతన వస్త్రా, ఫల, పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై, చిన్నారులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లూరి కండె రావు, పెర్వాల లింగమూర్తి, కుడ్ల మనోహర్, శివాజీ, రాజేశ్వరరావు, శ్రీనివాస్, సుధాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## బల్దియాలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**-నివాళులర్పించిన అదనపు కమిషనర్, వివిధ విభాగాల అధికారులు**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాటాలు నడిపిన తొలి తరం ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతిని శుక్రవారం నగరంలోని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ఘనంగా నిర్వహించారు. అదనపు కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి తో పాటు వివిధ విభాగాల అధికారులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కొండా లక్ష్మణ్ బాపూజీ పాటుపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డా. రాజేష్, హెచ్ఓ రమేష్, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, జేఏఓ సరిత, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం





**హనుమకొండ జిల్లా కమలాపూర్, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :**

పుల్ల ఫ్యామిలీస్ వారి ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కేంద్రంలో 30న జరిగే మెగా ఉచిత వైద్య శిబిరం గురించి వివిధ కుల సంఘలను కలిసి ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవలని కుల సంఘల అధ్యక్షులకు వైద్య శిబిరం లో అందించే వైద్య సేవల గురించి తెలియజేసే కరపత్రం అందజేయడం జరిగింది.డాక్టర్ పుల్ల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఈనెల 30 సోమవారం రోజున లక్ష్మీనరసింహ హాస్పిటల్, ఏకశిలా హాస్పిటల్ మరియు ప్రత్యేకంగా డాక్టర్ సంధ్యారాణి స్త్రీ వైద్య నిపుణులు సహకారంతో కమలాపూర్ కొత్త బస్టాండ్ అవరణలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో సుమారుగా 5 నుండి 6 వేల రుపాయాల విలువచేసే ఆరోగ్యా సమస్యలను తేలియజేసే వైద్య పరిక్షలు సద్వినియోగం చేసుకోవలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమం లో ఆల్ ఇండియా యునివర్సిటీస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్, పుల్ల రమేష్,పుల్ల కోమురయ్య,పుల్ల రామస్వామి, పుల్ల కిషన్, పుల్ల శ్రీనివాస్, పుల్ల శోభన్, పుల్ల కుమార్,పుల్ల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం.

-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.



పరకాల, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి :

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా పరకాల పట్టణంలోని వారి విగ్రహానికి పూలమాల వేసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం. వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయడంతో పాటు నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తపించారని పేర్కొన్నారు. తొలి, మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పాత్ర ఎంతో కీలకం.తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేశారని అన్నారు. పరకాల ప్రజల ఆకాంక్ష మేరకు మేరకు ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోపా నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ ఐ మండల స్థాయి ఆటల పోటీలు.




దామెర, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి :

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తరపున దామెర మండలంలో మండల స్థాయి ప్రతిభ పోటీలను శుక్రవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ అధ్యక్షతన ఈ పోటీల ప్రారంభోత్సవానికి అతిథులుగా మండల స్థాయి అధికారుల మండల తాహసిల్దార్ , మండల ఎంపీడీవో, స్థానిక ఎస్సై, అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు హాజరైనారు .ఈరోజు పోటీలలో అండర్ 17 లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా కబడ్డీ, ఖోఖో,వాలీబాల్ క్రీడలలో ఎంపికలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండలంలోని ఫిజికల్ డైరెక్టర్ లు ఎం.దేవేందర్, వి.లక్ష్మి నారాయణ, జె.రాజేశ్వర్,రమేష్ రాజ్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సహకార సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి

- దుర్వినియోగం అయిన సొమ్మును రికవరీ చేస్తాం
- సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్

హన్మకొండ, సెప్టెంబర్27(ప్రజా జ్యోతి):

సహకార సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేశామని సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ది విశాల సహకార సంఘం 70వ మహాసభను చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ అవినీతి జరిగిన సొమ్మును రికవరీ చేసి సహకార సంఘాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. గత పాలకవర్గంలో జరిగిన అవినీతిని ఈ సందర్భంగా ఆయన సభ్యులకు వివరించారు.వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా సొసైటీలో జరిగిన లావాదేవీల గురించి వివరించారు. రైతులకు జరిగిన రుణమాఫీ,



వారికి పంపిణీ చేసిన ఎరువులు తదితరాల విషయాలు సభ్యులు పాలకవర్గాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి,ముప్పు మహేందర్, శ్రీనివాస్,సమ్మయ్య కృష్ణమూర్తి, సూరయ్య, సభ్యులు, కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

-నివాళులు అర్పించిన ఎంపీ డా. కడియం కావ్య.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి :

స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించి రాజకీయ నాయకుడిగానే కాదు, రాజనీతిజ్ఞుడిగా విశేష కీర్తి పొంది చరిత్ర పుటల్లో స్వయం కృషితో తన పేరును తనే లిఖించుకున్న గొప్ప ప్రజ్ఞాశాలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఉద్యమాలే జీవితంగా బతికి, తన సర్వస్వాన్ని ప్రజల కోసం ధారపోసిన ధీశాలి అని వెల్లడించారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకోవడమే కాకుండా తెలంగాణ వచ్చే వరకు ఏ ఒక్క పదవిని



తీసుకోనని చెప్పి ఆచరించిన మహా నిష్ఠాగరిష్ఠుడు బాపూజీ అని తెలిపారు. బాపూజీ లాంటి మహనీయులకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సమూచిత స్థానం కల్పిస్తున్నారని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన యూనివర్సిటీకి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టారని తెలిపారు. బాపూజీ లాంటి నాయకులు చేసిన పోరాటాల నుండి ప్రతీ ఒక్కరూ స్ఫూర్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిసి కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ.



-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాళి.

పరకాల, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి :

తెలంగాణ గర్వించే గొప్ప నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని బస్సు డిపో సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ కారుడిగా, ప్రజాస్వామిక వాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కే. నరసింహ, పద్మశాలి సంఘ నాయకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్, బాసని దయాసాగర్, సీనియర్ జర్నలిస్ట్ మెండు రవీందర్, దుంపేటి నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పట్టణ, రూరల్ ,నడికూడ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి అధికారులు తోడ్పాటు అందించాలి

**– స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**హన్మకొండ, సెప్టెంబర్27(ప్రజా జ్యోతి):**

హన్మకొండ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం సంబంధించిన ధర్మసాగర్ , వేలేరు మండలాల అభివృద్ధికి అధికారులు తోడ్పడాలని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్య, విద్య, తదితర శాఖలకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్, వేలేరు మండలాల్లో ప్రభుత్వ భూములను సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ భూముల వివరాల నివేదికను అందజేయాలన్నారు. ఈ రెండు మండలాలలో అక్రమ మైనింగ్ జరగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడ కూడా ఆక్రమణకు గురి కాకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. భూముల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. వేలేరు మండలానికి సంబంధించి తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాల ఏర్పాటుకు తగిన స్థలాన్ని గుర్తించి నివేదిక అందజేయాలన్నారు. గురుకుల పాఠశాలలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్ కు అందజేసినట్లయితే అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా నిధులను కేటాయిస్తారని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మెరుగైన సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే తన ధ్యేయమన్నారు. మిషన్ భగీరథ పథకం గురించి స్పందిస్తూ గ్రామాలు, గ్రామాలకు అనుబంధంగా ఉన్న ఆవాసాలలో ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సౌకర్యం ప్రతిరోజు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు నిర్వహించాలని, రాబోయే దసరా, దీపావళి పండుగల సందర్భంగా రహదారులు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉండే విధంగా ఆ శాఖ అధికారులు అప్రమత్తంగా



ఉండాలన్నారు. వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉన్నతీకరించడానికి తగిన ప్రతిపాదనలను కలెక్టర్కు అందజేయాలన్నారు. పెద్ద పెండ్యాల, మల్లికుదుర్ల గ్రామాలలోని ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగా మార్చడానికి తగిన ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ మండలాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి నిర్వహిస్తున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ధర్మసాగర్, వేలేరు మండలాలకు వివిధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలు ఏవైనా సమస్యలపై వస్తే తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అధికారులు సమన్వయంతో నిబద్ధతతో పనిచేసి మంచి గుర్తింపును తెచ్చుకోవాలన్నారు. వేలేరులోని కస్తూర్బా పాఠశాల భవనంపై మరో అంతస్తు నిర్మాణం చేయాలని కేజీబీవీ ప్రిన్సిపల్ కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి వాటి నిర్మాణానికి కావాల్సిన నిధులను అందించాలని కలెక్టర్ కు సూచించారు. దీనిపై కలెక్టర్ ప్రావీణ్య వెంటనే స్పందించి ఎస్డీఎఫ్ నుంచి నిధులను కేటాయించి నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ధర్మసాగర్, వేలేరు మండలాల అభివృద్ధికి కావాల్సిన నిధులను అందజేస్తానని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, డీఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి, డీఈవో వాసంతి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటకం ద్వారానే ఉపాధి అవకాశాలు




**హన్మకొండ, సెప్టెంబర్27(ప్రజా జ్యోతి):**

పర్యాటకం ద్వారానే అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని హనుమకొండ జిల్లా డీపీఆర్వో భానుప్రసాద్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27 పురస్కరించుకొని శుక్రవారం హరిత హోటల్ లో పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి యం శివాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భాను ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డీపీఆర్వో మాట్లాడుతూ జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు వున్నాయని అన్నారు. వాటి అభివృద్ధికి కృషి చేస్తూ, పర్యాటకులను ఆకర్షించే ప్రయత్నం జరుగుతున్నదని అన్నారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ మాట్లాడుతూ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువ టూరిజం క్లబ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వరంగల్ యువ టూరిజం క్లబ్ రిజిస్ట్రేషన్ లో రెండవ స్థానంలో నిలవడం గొప్ప విషయం అని అన్నారు.. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఖిలా వరంగల్ లో హెరిటేజ్ వాక్ మరియు పర్యాటక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.. గంగాదేవి పల్లిలో కూడా పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించామని తెలిపారు. అనంతరం హరిత హోటల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పర్యాటక రంగం ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పర్యాటక రంగం, శాంతి అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు అయిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం తాడురి రేణుకా శిష్య బృందంతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. వల్స పైడి వ్యాఖ్యాతగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో హరిత హోటల్ శ్రీనివాస్, అకౌంటెంట్ కుమారస్వామి, ప్రభుత్వ మార్కజీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ వీ రామారావు, ఎన్ ఎస్ ఎస్ కోర్డినేటర్ శ్రీనివాస్, పర్యాటక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డీసీఎం డ్రైవర్ యూనియన్ అధ్యక్షులుగా ,సురుగురి రవి ఎన్నిక



**పరకాల సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి:**

పరకాల పట్టణంలోని డి సీ ఎం డ్రైవర్ యూనియన్ సభ్యులు శు క్రవారం నూతన అధ్యక్షులుగా సురుగురి రవి ని, ఉపాధ్యక్షులుగా వనపర్తి నవీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బోయిని శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు ఏకు సాంబయ్య, సురుగురి రామన్న, కోశాధికారులు కొడిమాల రాజేందర్, పురేల్లి తిరుపతి, సహాయ కార్యదర్శి గొడుగు నాగరాజు,సలహాదారులు కిషోర్, దేవేందర్, కుమార్ అజయ్ ఎండి మహబూబ్ ప్రవీణ్ రాజు బాబన్న ను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ డ్రైవర్ వృత్తి అనేది చావుతో పోరాటమని డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకొని నడపాలని మద్యం తాగి ఎవరు కూడా డ్రైవింగ్ చేయవద్దని వారికి సూచించారు. డ్రైవర్లకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి సమస్యను తీర్చుతానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు పాల్గొన్నారు.

# పద్మశాలి కమిటీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ భాపూజీ జయంతి.



**ఆత్మకూరు, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి.**

ఆత్మకూరు మండల పద్మశాలి కమిటీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ భాపూజీ 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పద్మశాలి అధ్యక్షులు వెల్ద వెంకటేశ్వర్లు, జిల్లా జాయింట్ సెక్రెటరీ ఇర్సడల్లా సదానందం, మండల ప్రధానకార్యదర్శి న్యాతని ప్రవీణ్ ,మండల కోశాధికారి వడ్డేపల్లి ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు బాలాభద్ర కిషోర్, పాపని రవి, ఆత్మకూరు గ్రామ పద్మశాలి అధ్యక్షులు వడ్డేపల్లి వేణుగోపాల్ , ఆత్మకూరు గ్రామ ప్రధాన కార్యదర్శి మార్తా కేదారి, పద్మశాలి యూత్ అధ్యక్షులు మార్తా రంజిత్, కొంపెల్లి రవి, చిమ్మని బిక్షపతి, బలభద్ర రవీందర్, వెల్ద రవి, మాచర్ల సదానందం, వెల్ద సుదర్శన్, వడ్డేపల్లి కోటయ్య, వడ్డేపల్లి నర్సయ్య, బలభద్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొరం లోడు టిప్పర్ సీజ్

**–దామెర ఎస్. ఐ. కొంక అశోక్.**

**దామెర, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి :**

శుక్రవారం సాయంత్రం సమయంలో దామెర ఎస్. ఐ. కొంక అశోక్ తన సిబ్బందితో ఒగ్లాపూర్ శివారులో జాతీయ రహదారిపై వాహన తనిఖీ చేస్తుండగా గూడెప్పాహాడ్ నుండి హన్మకొండ వైపు మొరం లోడు తో వస్తున్న టిప్పర్ వాహనం రాగా, ఎలాంటి అనుమతులు లేనందున సరియైన పత్రాలు చూపించకపోవడంతో అట్టి వాహనాన్ని సీజ్ చేయటం జరిగింది.

# కార్యకర్తలకు అండగా నేనున్నా

–పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా..



**ఆత్మకూరు, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి :**

ఆత్మకూరు మండలం పెద్దాపూర్, గుడేప్పాడు గ్రామాల్లో ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దాపూర్ గ్రామంలో ఒర్రె స్వామి గోనే కమలమ్మ, గూడెప్పాడ్ గ్రామంలో మేక సరోజన, తీనేటి లక్ష్మీల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భాదిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా గుడెప్పాడ్ మాజీ ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో టిపిసిసి కోఆర్డినేటర్ తౌటం రవీందర్.



**హనుమకొండ జిల్లా కమలాపూర్,సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాలలో పాల్గొన్న హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య మరియు టిపిసిసి కోఆర్డినేటర్ తౌటం రవీందర్. టిపిసిసి కోఆర్డినేటర్ తౌటం రవీందర్ మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాబూజీ రాజకీయ వేత్తగా, బహుభాషా పండితుడిగా, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న సమరయోధుడు బాపూజీ అని, తెలంగాణలో నిజాం సర్కారు పాలిస్తుండే రోజులలో నిజాం కు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని,నిజాం నిరంకుశ పాలనకు విముక్తి కల్పించేందుకు ముందుండి పోరాడిన బాబుజి. తెలంగాణాలో వెట్టి చాకిరి,బానిసత్వం అక్షరాస్యత లేని రోజుల్లోనే ప్రజలను ఐక్యం చేసి ఉద్యమానికి మార్గదర్శకుడైయ్యాడని ఆయన తెలిపారు.

# ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల 10వ తరగతి విద్యార్థి మృతి బాధాకరం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు మండలం ఇంచర్ల గ్రామపంచాయతీ శివారులో నిర్వహిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని,నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఎన్ఎంను వెంటనే సస్పెండ్ చేయాలని బంజారా రాష్ట్ర నాయకుడు పోరిక రాహుల్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.ఆ పాఠశాలలో విద్యార్థులు ఇష్టం ఉన్నట్లు చేస్తున్నా కానీ కనీసం అక్కడ పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది సాయంకాలం అయితే చాలు మద్యం సేవించి వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.పాఠశాలలో పనిచేస్తున్న ఏఎన్ఎం సరిగా విధులు నిర్వహించలేకనే ఈ పరిస్థితి ఏర్పడింది బాధ్యులైన సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలి. జిల్లా ఉన్నతాధికారులు ఒక ప్రత్యేకమైన డ్రైవ్ పెట్టి అన్ని సోషల్ వెల్ఫేర్,ట్రైబల్ వెల్ఫేర్,మైనారిటీ వెల్ఫేర్ గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వాటిలో శుభ్రంగా ఉండేటట్లు,దోమలు



నివారించుటకు తగిన జాగ్రత్తలు తీసుకొని విద్యార్థుల ప్రాణాలు కాపాడాల్సిందిగా ఉన్నత అధికారులను కోరారు.

# ఆదివాసీ ఫారెస్ట్ ఉద్యోగిపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- ఆదివాసి నాయకులు ఉద్యోగులు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ఆదివాసీ ఫారెస్ట్ ఉద్యోగిపై దాడిచేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి కఠినచర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా ఆదివాసీ నాయకులు, ఉద్యోగులు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడారు.26న రాత్రి తాడ్వాయి రేంజ్ లో దామరవాయి అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో భాగంగా జేసిబిని స్వాధీన పరుచుకొని తాడ్వాయి అటవీ కార్యాలయానికి తరలించు సమయంలో తాడ్వాయి సమీపంలో అటవీ అధికారులపై దాడి చేసి హతమార్చుటకు ప్రయత్నించారు.ఎఫ్ఎస్ వినోద్,ఎఫ్ బిఓ శరత్ లకు తల మూడుచోట్ల పగిలి, అతని చేతి వేళ్ళు ముక్కలుగా విరిగేలా అత్యంత దారుణంగా దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఏజెన్సీకి వలస వచ్చిన గిరిజనేతరులు క్రమ క్రమంగా ఇక్కడ పట్టు సాధించి వ్యాపారాలు చేస్తూ రాజకీయంగా నిలదొక్కుకొని ఒక పద్ధతి ప్రకారం అడవిపై ఆదివాసులపై దాడులకు పూనుకుంటున్నారని,పద్ధతి మార్చుకోకపోతే ఆదివాసులు చేతిలో గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో



ఏఐఏఈఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షుడు మంకిడి రవి,రాష్ట్ర కార్యదర్శి అన్నవరం రవి కాంత్,తుడుందెబ్బ వ్యవస్థాపక సభ్యుడు రేగ నరేంద్ర కుమార్,తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శులు ఆరెం నారాయణ,మల్లెల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ధరలో పెట్రోల్, డీజిల్ విక్రయించనున్న నయారా ఎనర్జీ! దేశంలోనే నెంబర్ వన్

**డోర్నకల్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి :**

డోర్నకల్ మండలంలోని గొల్ల చర్ల గ్రామంలో నయారా ఎనర్జీ సంస్థ ఆధ్వర్యంలో సాయి పెట్రోల్ బంక్ లోపెట్రోల్, డీజిల్ ధరలపై నయారా ఎనర్జీ వినియోగదారులకు శుభవార్త చెప్పింది. ప్రభుత్వరంగ చమురు సంస్థల కంటే రూ.1 తక్కువ ధరకే చమురును విక్రయించనున్నట్లు తెలిపింది. రష్యా స్థాపించిన సుపీరియర్ క్వాలిటీ పెట్రోల్ డీజిల్ ఒక రూపాయి ధరకు విక్రయించిన నేపథ్యంలో నయారి ఎనర్జీ దేశంలోనే నెంబర్ వన్ గా కంపెనీగా నిలిచిందన్నారు. ప్రతి 50 కస్టమర్



నెలలో 1000 లీటర్లు డీజిల్ పెట్రోల్ విక్రయించిన వారికి ప్రత్యేక బహుమతులు అందించారు. ఇంజన్ బోర్ రాకుండా ఉండాలంటే ప్రత్యేక ఆయిల్వాడాలని ఇలా ఆయిల్ వాడిన వారికి ఇంజన్ బోర్ కు రాదని వాహనదారులు సద్వినియం చేసుకోవాలని నయారా ఎనర్జీ యజమాన్యం కోరారు. తదనంతరం లీటర్, రెండు, 5 లీటర్ల డీజిల్ పెట్రోల్ ను వాహనదారుల సమక్షంలో తనిఖీ చేసి చూపించారు. ఈ కార్యక్రమంలోరిటైర్డ్ హెడ్మాస్టర్ నారాయణ రావు,దేశిని ఉపేందర్,చిరుమల రఘు,మేకపోతుల రామస్వామి, కళ్లెపు అశోక్, పగిడిపల్లి రామకృష్ణ, మేకపోతుల సైదులు, చందమహేష్, పానుగంటి రామాచారి, తదితరులు పాల్గొన్నారు.